RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 390 పేజీలు : 5 వెల: రూ : 2 ఆదివారం , 22- జూన్ 2024

# కటాఫ్ తేదీలు ఖరారు..

## ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ



హైదరాబాద్, జూన్ 21 (వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాయంలో శుక్రవారం సీఎం అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ మధ్య రైతులు తీసుకున్న రుణాలను రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందుకు సుమారు రూ. 31వేల కోట్లు అవసరమవుతాయని చెప్పారు. ఎనిమిది నెలల్లోనే రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. దీనిపై త్వరలోనే జీవో జారీచేస్తామని, నియమ నిబంధనలన్నీ పొందుపరుసా-మని తెలిపారు. రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారనే చర్చ జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పారదర్శకంగా పెట్టుబడి సాయం అందించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తున్నట్టు ప్రకటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార అధ్యక్షతన మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు, ఇతర వర్గాలతో చర్చలు జరిపి జూలై 15లోగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని చెప్పారు. ఈ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు.క్యాబినెట్ నిర్ణయాలు, ప్రభుత్వ పరిపాలనాపరమైన నిర్ణయాలను వెల్లడించే బాధ్యతను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అప్పగించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారిద్దరు ఇచ్చే సమాచారమే ప్రభుత్వ అధికారిక సమాచారమని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎలాంటి సందేహాలు ఉన్నా వారిద్దరినే అడగాలని చెప్పారు. మిగతా మంత్రులు తమ శాఖలకు సంబంధించిన సమాచారానికి మాత్రమే పరిమితం కావాలని సూచించారు. గత పదేండ్లలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు రుణమాఫీ చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2014 మార్చి 31వ తేదీని కటాఫ్‌గా నిర్ణయించి.. రూ. 16వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ఆ తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2018 డిసెంబర్ 11వ తేదీని కటాఫ్‌గా పేర్కొని, రెండోసారి రూ. 12వేల కోట్లు రుణమాఫీ చేసిందని వెల్లడించారు. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాల్లో కలిపి రూ. 28వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని తెలిపారు.

# టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా లావు శ్రీకృష్ణ దేవరాయలు



అమరావతి, వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేతగా లావు శ్రీకృష్ణ దేవరాయలు పేరును పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఖరారు చేశారు. శనివారం సాయంత్రం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ పార్లమెంటరీ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో టీడీపీ సభ్యులు అనుసరించాల్సిన వైఖరిని ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు.నర్సారావుపేట పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు ఎంపీ పదవికి, వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రీకృష్ణదేవరాయలు టీడీపీలో చేరారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 1,59,729 ఓట్ల మెజారిటీతో సమీప వైసీపీ అభ్యర్థిని ఓడించారు.




# నీట్ యూజీ 2024 అవకతవకలపై

## సీబీఐ.. ఈడీ దర్యాప్తు..




### సుప్రీంకోర్టులో పిటిషన్..!

వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎంబీబీఎస్ సహా పలు వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం గత నెల ఐదో తేదీన నిర్వహించిన 'నీట్ యూజీ -2024' పరీక్షలో అవకతవకలపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తునకు ఆదేశించాలని కోర-ంతూ సుప్రీంకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్ష రాసిన 10 మంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, అవకతవకలపై బీహార్ పోలీసులు త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించాలని కోరారు. 'నీట్ యూజీ -2024 పరీక్ష రద్దుతో తలెత్తే పరిణామాల గురించి మాకు పూర్తిగా తెలుసు. కానీ అంతకు మించిన ఆల్టర్నేటివ్ లేదు' అని పిటిషనర్లు పేర్కొన్నారు.'నీట్ యూజీ -2024 పరీక్ష నిర్వహణ పలు అవకతవకలతో కూడుకున్నది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు సకాలంలో ప్రశ్నాపత్రాలు అందించలేదు. మరికొన్ని చోట్ల తప్పుడు సెట్ ప్రశ్నపత్రాలు ఇచ్చి తర్వాత వెనక్కి తీసుకున్నారు' అని పిటిషనర్లు తెలిపారు. నీట్ యూజీ 2024 రద్దుతోపాటు కోర్టు పర్యవేక్షణతో దర్యాప్తు చేయాలని దాఖలైన పిటిషన్ల మీద అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియ నిలిపేయబోమని దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.నీట్ యూజీ 2024 పరీక్షలో అవకతవకలను నిరసిస్తూ పలు నగరాల్లో విద్యార్థులు, విపక్ష పార్టీలు ఆందోళనలు చేస్తున్నాయి. గత నెల ఐదో తేదీన దేశవ్యాప్తంగా 4750 కేంద్రాల్లో సుమారు 24 లక్షల మంది విద్యార్థులు నీట్ యూజీ 2024 పరీక్షకు హాజరయ్యారు. వాస్తవంగా ఈ నెల 14న వెల్లడించాల్సిన నీట్ పరీక్షా ఫలితాలు ఈ నెల నాలుగో తేదీనే ప్రకటించారు.అయితే ఎన్టీఏ చరిత్రలోనే 67 మంది విద్యార్థులకు 720 మా-ర్కులకు వందశాతం మార్కులు వచ్చాయి. హర్యానాలోని ఫరీదాబాద్ లో ఆరుగురు విద్యార్థులకు వందశాతం మార్కులు వచ్చాయి. 67 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడం వల్లే వందశాతం మార్కులు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ తదితర యూజీ వైద్య విద్యాకోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్రతి ఏటా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ).. 'నీట్ యూజీ' పరీక్ష నిర్వహిస్తోంది.

# ప్రజలకు చల్ల చల్లని కూల్ న్యూస్.



వాస్తవ తెలంగాణ న్యూస్ : వర్షాలు ఊరించి ఊరించి ఉసూరుమనిస్తున్నాయి. ఈసారి మంచి వర్షాలు ఉంటాయంటూ రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది వాతావరణ శాఖ. అయితే ఈ నెల మొదటి వారంలో కాస్త గట్టిగానే కురిసిన వర్షాలు, ఆ తర్వాత కనిపించడం మానేశాయి. వరుణ దేవుడు కనికరించకపోవడంతో మబ్బులు ముఖం చాటేశాయ్. అయితే రానున్న రెండురోజుల్లో ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తా-యంటోంది వాతావరణ శాఖ. తెలంగాణలో రేపు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు వాతావరణ నిపుణులు. గంటకు 30 నుంచి 40 కి.మీ.వేగంతో గాలులు వీస్తా-యని, హైదరాబాద్‌లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందంటున్నారు. అయితే ఏపీలోని తుఫాను హెచ్చరికల కేంద్రం మాత్రం గుడ్ న్యూస్ అందిస్తోంది. నైరుతి రుతుపవనాలు క్రమంగా విస్తరిస్తున్నాయని, రాష్ట్రమంతటా వ్యాపించాయంటున్నారు నిపుణులు దాదాపు 10 రోజుల తర్వాత రుతు పవనాలు మళ్లీ చురుగ్గా ముందుకు వెళుతున్నాయంటున్నారు. విజయనగరం వరకు వచ్చి ఆగిపోయిన నైరుతి రుతుపవనాలు.. విదర్భ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించాయి.రుతుపవనాలు ఈసారి రెండు మూడు రోజుల ముందుగానే ప్రవేశించాయి. జూన్ 13వ తేదీ కల్లా ఏపీలో అన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించే పరిస్థితి వచ్చింది. కానీ నైరుతి రుతుపవనాలు ఆ తర్వాత బలం పుంజుకోలేకపోయాయి. మందకొడిగా కదులుతున్నాయి. అరేబియా మహాసముద్రంలో రుతుపవన కరెంటు బలహీనంగా ఉండడంతో అవి కాస్త మందగించాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారడంతో.. చురుగ్గా ముందుకు కదులుతున్నాయి. అయినప్పటికీ మరింత బలాన్ని పుంజుకోవాల్సి ఉంది. కోస్తా రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయి. కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. శనివారం నాడు శ్రీకాకుళం విజయనగరం మన్యం అల్లూరి ఏలూరు కృష్ణ ఎన్టీఆర్ గుంటూరు బాపట్ల పలనాడు ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణ శాఖ..ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలును నాటిన రైతులు, వర్షాలు లేక ఉసూరుమంటున్నారు. కొన్ని చోట్ల విత్తనాలు ఎండిపోవడంతో రెండోసారి విత్తడానికి కూడా సిద్ధమయ్యారు. ఇప్పుడు వర్షాలు కురిస్తే విత్తనాలు మొలకెత్తుతాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. విత్తనాలను కాపాడుకోవడానికి మరికొందరు రైతులు ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి పోస్తూ నానా తంటాలు పడుతున్నారు.ఇక నిన్నటిదాకా అగ్నిగుండంగా మారిన దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ వాతావరణం కాస్త చల్లబడింది. వాన చినుకులు పలకరించడంతో ఢిల్లీ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోతతో అల్లాడిపోయిన ఢిల్లీ ప్రజలకు ఈ వర్షం ఊరటనిచ్చింది. ఢిల్లీతో పాటు ఎన్‌సిఆర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. హర్యానా, గురుగ్రామ్‌ల్లోనూ వర్షం కురిసినట్లు

# రామంతాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

రామంతాపూర్, జూన్ 22( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ పాలిటెక్నిక్ గ్రౌండ్ లో అత్యంత వైభవంగా, తెలంగాణ యోగ



కోఆర్డినేషన్ కమిటీ జనరల్ సెక్రటరీ, ప్రముఖ యోగ తెరపిస్ట్ డాక్టర్



దొడ్ల సత్యా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగం వచ్చిన తర్వాత డాక్టర్లు, హాస్పిటల్స్ కు పరిగెత్తెకంటే ముందే, రోగ నివారణకు యోగ చేయాలనే అనే



సూక్తి ని పాటించాలన్నారు. ముఖ్య అతిథి గా వచ్చిన అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం యోగ చేసి ఫిటినెస్ పెంచుకొని రోగాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యుడు బేతి సుభాష్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి, పతంజలి యోగ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ , ఇండియన్ యోగ ఫెడరేషన్ చైర్మన్ బ్రిజ్ భూషణ్ పురోహిత్ , రికగనిస్డ్ ప్రైవేట్ స్కూల్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధు సూధన్ , గ్రేటర్ హైదరాబాద్ పతంజలి చీఫ్ కాలేజీ ఆర్డినేటర్ కె . రామ నాథం , డా. చారి, యోగ సాధకులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులు వెచ్చించి అశోక్ నగర్ బస్ స్టాప్ ను పునర్ నిర్మించిన కప్పర సాయి కిరణ్ గౌడ్

## -కప్పర సాయికిరణ్ గౌడ్ అభినందించిన మల్లాపూర్ వాసులు




మల్లాపూర్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ):గత మూడు సంవత్సరాలుగా మల్లాపూర్ డివిజన్లోని అశోక్ నగర్ లోని బస్ స్టాప్ అధ్వాన్నంగా మారి పూర్తిగా కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయింది . ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఆర్టీసీ అధికారులకు, అప్పటి బి ఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు అశోక్ నగర్ వాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు అశోక్ నగర్ వాసులు, విద్యార్థులు, ప్రయాణికులు బస్ సెంటర్ లేక ఇబ్బంది పడుతున్న వైనాన్ని అధికార పార్టీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ కు అశోక్ నగర్ వాసులు తమ సమస్యను దృష్టికి తీసుకురావడంతో వారి బాధలకు చల్లించి పోయిన ఆయన వెంటనే స్పందించి సొంత నిధులు వెచ్చించి బస్టాప్ ను పునర్నిర్మానం చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దుష్టలు పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలవద్దని తపనతో సొంత నిధులు వెచ్చించి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అశోక్ నగర్ బస్ స్టాప్ ను పునర్నిర్మానం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన కప్పర సాయికిరణ్ గౌడ్ ను మల్లాపూర్ అశోక్ నగర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ను కలిసిన గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధులు





## - సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఏ ఎస్ రావు నగర్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ): చర్లపల్లి డివిజన్ కి చెందిన గీతా పారిశ్రామికులు శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని మర్యాదపూర్వకముగా కలిసి వారి సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 278లో గతం లో 5 ఎకరాల భూమిని వారికి కేటాయించారు. అందులో ఈత చెట్లు పెంచుకున్నామని ,కాని ఈ భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించారని ,వాటివలన ఆ చెట్లు మొత్తం పాడైపోయాయని ఎమ్మెల్యేకు వివరించారు. గీతా పారిశ్రామికులకు దానికీ బదులుగా వేరేచోట 5 ఎకరాల భూమిని కేటాయించాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం వారు కొరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యను తప్పక చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ,అధ్యక్షులు -కాసుల అనంద్ గౌడ్ ,ఆర్. రామ చంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు రాగిరు నరసింహా గౌడ్ ,అనంద్ రాజ్ గౌడ్ ,అంజయ్య గౌడ్ ,నాథం గౌడ్ ,రాములు గౌడ్ ,ఆశోక్ గౌడ్ ,శశికాంత్ గౌడ్ , శ్రవణ్ కుమార్ గౌడ్, చెన్నయ్య గౌడ్

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




ఉప్పల్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక అకార్యక్రమాలలో భాగంగా శనివారం అతుల్య ఆర్ట్స్ అకాడమీ లక్ష్మి దుర్గ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, మహాగణపతి, ఇదిగో భద్రాద్రి, ముద్దుగారే యశోద, పలుకే బంగారమయేప్నా, జతి-స్వరం, ఒకపరికొకపరి, నమశ్శివాయంతేయ్ం, జనుత శబ్దం, శృంగారలహరి మొదలైన అంశాలను లాస్య , ప్రణవి, సోనాలిక, ఆధ్య, వెరోనికా, వేదం, శాన్వి, తనూజ, ప్రవల్లి, ధన్వి, అభిజ్ఞ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# చిల్కానగర్ పోలీస్ అవుట్ పోస్ట్ కు వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేయాలి :కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకా నగర్, జూన్ 22( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్ డివిజన్ లోని చిలుకా నగర్ చౌరస్తాలో ఉన్న పోలీస్ అవుట్ పోస్టుకు ప్రతి రోజు ఇద్దరు కానిస్టేబుల్ లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి, సీఐ ఎలక్షన్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. ఏసిపి చక్రపాణి వెంటనే స్పందిస్తూ సీఐ ఎలక్షన్ రెడ్డి కి ప్రతిరోజు ఇద్దరు కానిస్టేబుల్ ఉండే విధంగా సెక్టర్ ఎస్సై నెహ్రూ కి పొద్దున సాయంత్రం మొబైల్ పెట్రోల్ వెహికల్ తో పాటు తాను కూడా పర్యవేక్షించే విధంగా



ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి కి చిల్కానగర్ చౌరస్తాలో, సర్వే ఆఫ్ ఇండియా పిస్తా హౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి పొద్దున సాయంత్రం ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, జేమ్స్ రాజు, నాగయ్య, పీటర్ పాల్ , రవీందర్ గౌడ్, బాలేందర్ ,నర్సింగ్ నేత, బాలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులు వెచ్చించి అశోక్ నగర్ బస్ స్టాప్ ను పునర్ నిర్మించిన కప్పర సాయి కిరణ్ గౌడ్



- కప్పర సాయికిరణ్ గౌడ్ అభినందించిన మల్లాపూర్ వాసులు

మల్లాపూర్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ):గత మూడు సంవత్సరాలుగా మల్లాపూర్ డివిజన్లోని అశోక్ నగర్ లోని బస్ స్టాప్ అధ్వాన్నంగా మారి పూర్తిగా కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయింది . ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఆర్టీసీ అధికారులకు, అప్పటి బి ఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు అశోక్ నగర్ వాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు అశోక్ నగర్ వాసులు, విద్యార్థులు, ప్రయాణికులు బస్ సెంటర్ లేక ఇబ్బంది పడుతున్న వైనాన్ని అధికార పార్టీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ కు అశోక్ నగర్ వాసులు తమ సమస్యను దృష్టికి తీసుకురావడంతో వారి బాధలకు చల్లించి పోయిన ఆయన వెంటనే స్పందించి సొంత నిధులు వెచ్చించి బస్టాప్ ను పునర్నిర్మానం చేసి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దుష్టలు పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలవద్దని తపనతో సొంత నిధులు వెచ్చించి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అశోక్ నగర్ బస్ స్టాప్ ను పునర్నిర్మానం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన కప్పర సాయికిరణ్ గౌడ్ ను మల్లాపూర్ అశోక్ నగర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఉప్పల్ బాగాయత్ లో శృతిమించుతున్న పోకిరిల ఆగడాలు




**-ప్రేమ జంటను బెదిరించి రూ. 3 లక్షల డిమాండ్**
**-నిందితులతో చేతులు కలిపిన ఎస్సై శంకర్**
**-ఎస్సై శంకర్ ను డి సి పి ఆఫీస్ కు అటాచ్**

ఉప్పల్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ బాగాయత్ లో శృతి మించితున్న పోకిరిల ఆగడాలు,రాత్రి వేళ బాగాయత్ కు వచ్చే జంటలను బెదిరిస్తున్న పోకిరిలు బ్లాక్మెయిల్ చేసి నిందితులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక జంట నుండి మూడు లక్షలు నిందితులు డిమాండ్ చేశారు. బాధితులు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోకిరిలతో చేతులు కలిపిన సెక్టార్ ఎస్సై శంకర్ కాంప్రమైజ్ కావాలని సూచించారు. బాధితులు ఉన్నతధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం కావాలని కోరారు. పీర్జాదిగూడ కార్పొరేటర్ సోదరుడు అమరేందర్ తో పాటు ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై శంకర్ ను ఉన్నతాధికారులు డీసీపీ ఆఫీస్ కు అటాచ్ చేశారు. ప్రేమ జంటను బ్లాక్ మెయిల్ చేసిన అమరేందర్, నక్కసాయి చరణ్, అబ్బు, మారుతీ నలుగురు నిందితులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు . ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు , అన్నదాన కార్యక్రమం : నత్తి మల్లేష్ ముదిరాజ్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పౌర్ణమి రోజు సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ శివారులో గల దత్తాత్రేయ (ఆశ్రామం)దేవాలయంలో శనివారం రోజున స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించరు , ఈ సందర్భంగా స్వామి వారికి హైరాబాద్ నివాసి శ్యామ్ యాదవ్ భక్తుడు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, అరుణ్ ,నర్సింగ్ రావు, కనిగిరి సుదర్శన్, డీఎన్ రాజు, టెంట్ హౌజ్ సుధాకర్ ,ఉట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# రేపు మంచినీటి సరఫరా, మురుగునీటి సమస్యలపై ప్రజావాణి

ఉప్పల్, జూన్ 22 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీటి సరఫరా మురుగునీటి సమస్యలపై ఈ నెల 24 వ తేదీ సోమవారం బీరప్ప గడ్డ డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, జనరల్ మేనేజర్ పి. సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12:00 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మంచినీటి సరఫరా, మురుగు నీరు వంటి సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# హబ్సిగూడలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పర్యటన





హబ్సిగూడ, జూన్ 22( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని



కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. హబ్సిగూడ సీట్ నెంబర్- 1 సుప్రభాత్ హోటల్ పక్క వీధిలో కాలనీ యజమానుల ఫిర్యాదు మేరకు శనివారం కార్పొరేటర్ డ్రైనేజ్ సమస్యలు, శానిటేషన్ , వెటర్నరీ సమస్యలు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ సంబంధిత సమస్యలపై అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఏ. ఈ. ఆసిఫ్ గారు, శానిటేషన్ డి ఈ. చందన , ఏ ఈ. సాయికిరణ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోయిన్ పల్లిలోని మల్లారెడ్డి నివాసానికి తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి, డబిల్ పూర్ పిఏసిఎస్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంటు హారత్ రెడ్డి, మాజి కో అప్షన్ యూసఫ్, నూతన్ కల్ గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ భాస్కర్, నాయకులు జీవన్



తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయము 19 వ వార్షికోత్సవం లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ :మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయము 19 వ వార్షికోత్సవ%శీ% లో పాల్గొన్న ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు విరికి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు టీ నగేష్ గుప్తా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, జడ్పిటిసి ముదాం శ్రీనివాస్, నార్సింగ్ మండల్ జడ్పిటిసి కిష్టారెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, నహిని రాజగోపాల్ సుభాష్ రెడ్డి, డిష్ రాజు, గియాయాసోద్దీన్, మండల పార్టీ టీఆర్ఎస్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**-మాజీ ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోనీ అంగన్వాడీ తోపాటు ప్రభుత్వ పాఠశాల 1వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల వరకు రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ శనివారం పాఠశాలలో స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డిల సహకారంతో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు.రానున్న రోజులలో వారి సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామని ఆయన చెప్పారు. విద్యార్థులందరు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనీ వారు ఆకాంక్షించారు. అనంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసిన అశోక్ గౌడ్ ను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్,ఆర్ కె గౌడ్,




సొమని రాగు గౌడ్, సొమని వెనకటెష్ గౌడ్,విష్ణు,అంజనేయులు,అజీం,నవీన్ , ప్రధానోపాధ్యాయులు తార సింగ్, ఉపాధ్యాయులు రామకృష్ణ,అనురాధ,రాధిక,శ్వేత,శ్రీనివాస్ గౌడ్,వాని,శేఖర్ తదితరలు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బొగ్గు గనుల వేలం పాటలని ఆపాలని కోరుతూ సంగారెడ్డి లోని సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు శనివారం నిర్వహించారు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీలో పలు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీర మల్లేశం మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి పార్టీని ఎప్పుడు నమ్మరాదని ప్రజలకు మోసం చేసే పనులు ఎప్పుడైనా చేస్తుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు కూడా వేతనాలలో కొత్త మార్పులు తీసుకొచ్చి అనేకమంది పేద ప్రజలను దోచుక తింటుందని కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి దురాలోచనను మానుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిలు నాయకులు



యాదగిరి పలువురు సంఘ నేతలు పాల్గొన్నారు.

## మాకొద్దు ఈ డంపింగ్ యార్డ్ డంపింగ్ యార్డు ఏర్పాటుపై నిరసన

# ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన అదనపు కలెక్టర్, ఆర్డీవో





**-జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టిన రైతులు,యువకులు**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని,నల్లవల్లి,కొత్తపల్లి గ్రామాల పరిధిలోని ప్యారా నగర్ శివారు అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఇ క్కడ డంపింగ్ యార్డు ఏర్పాటుపై ప్రజాభి ప్రాయ సేకరణ చేపట్టేందుకు శుక్రవారం స మావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో వసం తకుమారి, తహసీల్దార్ గంగాభవాని, హైద రాబాద్ జీహెచ్ఎంసీ అధికారి కోటేశ్వరరావు వు, మండల రెవెన్యూ అధికారులు హాజరై ప్ర జాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇక్కడడంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే వృక్షాలు, పర్యా వరణం కలుషితం కావడంతో పాటు వ్యవ సాయ భూములు పంటల సాగుకు పనికి రా కుండా పోతాయని ఆగ్రహం చేశారు. ఈ డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరే కిస్తూ నల్లవల్లి, కొత్తపల్లి, ఫ్యారానగర్, గుమ్మడిదలతో పాటు పలు గ్రామాల రైతులు, యు వకులు, బీఆర్ఎస్ నాయకులు, జడ్పీటీసీ కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, పుట్ట నర్సింగ్ రావు,మాజీ సర్పంచ్ లు కలిసి ధర్నా, రాస్తారోకో చేశారు. డంపింగ్ యార్డును ఏర్పాటును కచ్చి తంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తా మని అధికారులు తెలిపారు.

# ఎంపీపీ ఆఫీస్ ఆవరణలో సీసీ రోడ్లు నిర్మాణం






గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంపీపీ ఆఫీస్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం పూజాకార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్తు నిధులు రూ.10 లక్షలతో ఆఫీస్ ఆవరణలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ సద్ది.ప్రవీణా విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ కుమార్ గౌడ్ పూజలు చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బొంతపల్లి, దోమడుగు ఎంపీటీసీలు, స్థానిక నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంత పెద్ద మొత్తంలో రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన తెలిపారు. రెండు లక్షల రూపాయలు వేయడం ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో 451 కోట్లు మాఫీ కాలు ఉన్నాయని ఆయన తెలిపారు ఇలాంటి అవకాశం ఇచ్చిన కాంగ్రెసు పార్టీకి రైతులందరూ శుభాకాంక్షలు తెలుపుతున్నారని ఆయన తెలిపారు.

# మాల కద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ప్రాంతీయ సంబంధిత అధికారులకు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ జిల్లాలో పలు గ్రామాలలో గంజాయి సాగు మరియు రవణ వంటి మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని వారికి కఠినంగా పోలీసులు గట్టిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో ఎస్పీ సంజీవరావు ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి పాల్గొన్నారు.



# రాజకీయంగా అగ్గి రాజేస్తున్న నీట్.. లీకేజీపై నేతల కీలక డిమాండ్..

నీట్ పేపర్ లీక్ అయిన వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు బయటకొస్తున్నాయి. బిహార్‌లో జరిగిన ఈ లీక్ వ్యవహారంలో నిందితులు కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పేపర్ లీక్ నిజమేనని పోలీసుల విచారణలో నిందితులు అంగీకరించారు. నీట్‌కు ఒక్క రోజు ముందు ప్రశ్నపత్రంతోపాటు సమాధానాల 'కీ'ని సైతం అభ్యర్థులకు అందజేసి, వాళ్లను పరీక్షకు సిద్ధం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. నీట్ లీక్స్.. నిజమే. ఇక వాట్ నెక్స్ట్? 2024 నీట్‌ను రద్దు చేస్తారా? మళ్లీ ఎంట్రెన్స్ నిర్వహిస్తారా? జరగబోయేది ఏంటో కానీ రాజకీయంగా రచ్చ రాజుకుంటోంది. ఓవైపు విద్యార్థి సంఘాలు..మరోవైపు పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు అంతకంతకు ఎగుస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ నిజమేనని తేలిన క్రమంలో %చీణూ% సర్కార్ వైఖరి ఏంటీ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ %చీూ% వెర్షన్ ఏంటన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. నీట్



# జన్వాడలో ఘనంగా వాల్మీకి ఫౌండేషన్ వారి 16వ వార్షికోత్సవం

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :సమాజంలోని అణగారిన వర్గాలు, ముఖ్యంగా క్లిష్ట పరిస్థితుల్లో జీవిస్తున్న పిల్లల అవసరాలను




తీర్చడానికి కట్టుబడి ఉన్న లాభాపేక్షలేని అభివృద్ధి సంస్థ వాల్మీకి ఫౌండేషన్ వారి 16వ వార్షికోత్సవం జన్వాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టర్కీ కన్సల్ జనరల్ ఓరాన్ యాల్మన్ ఓకన్, వాల్మీకి ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డ్ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని, డాక్టర్ రోహిణి రేగంటి, డాక్టర్ శివనంద్ రెడ్డి, వివేక్ వర్మ హాజరైనారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ గణేష్ వాల్మీకి, ప్రధాన కార్యదర్శి హరికిషన్ వాల్మీకి,సంయుక్త కార్యదర్శి పుష్ప వాల్మీకి మాట్లాడుతూ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, గత సంవత్సరం ప్రారంభించిన ఎండ్ పీరియడ్ పావర్టీ కార్యక్రమం రెండవ సంవత్సరం కూడా విజయవంతంగ కొనసాగుతోందని, ఈ చొరవ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న బాలికలలో రుతుక్రమ పరిశుభ్రత ఉత్పత్తులకు అందుబాటులో లేని కొరతను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్పల్లి మండలంలోని ఇరవై ఐదు ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఈ రోజు వెయ్యి స్కూల్ బ్యాగులు, ఆరువేల నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్, స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ సెట్ అఫ్ బుక్స్ మరియు గ్రామీణ విద్యార్థినుల విద్యను ప్రోత్సహించడానికై కాలి నడకన వచ్చే విద్యార్థినులకు ఇరవై సైకిళ్లు, మరియు ఇతర అవసరమైన సౌకర్యాలను అందించారు. వాల్మీకి ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీ సూర్య గణేష్ వాల్మీకి ఈ వార్షికోత్సవ వేడుకల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఈ మహత్తర




సందర్భంలో పేదరికం అంతం కార్యక్రమాన్ని కొనసాగించడం సంతోషకరమన్నారు. ఈ ప్రాంతంలో పదివేల శానిటరీ ప్యాడ్‌లను పంపిణీ చేయడంతో ' ఎండ్ పీరియడ్ పావర్టీ' ప్రచారం రెండవ సంవత్సరంలోకి ప్రవేశించింది. రాబోయే నెలల్లో ప్రత్యేక మొబైల్ పంపిణీ యూనిట్ ద్వారా తెలంగాణ అంతటా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలకు తన పరిధిని విస్తరించాలని ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలియజేశారు, ధోబీపేట్‌లోని ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించాలని ఫౌండేషన్ యోచిస్తోందని, వెనుకబడిన ప్రాంతాలలో విద్య మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి, జన్వాడ ఎంపీటీసీ నాగేందర్, మిర్జాగూడ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, జన్వాడ మాజీ సర్పంచ్ లలిత నరసింహ, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరహరి, జయసింహారెడ్డి, నర్సింగరావు, దేవేందర్ రెడ్డి, తహేర్ అలీ, ఉపాధ్యాయులు, వెయ్యి మంది విద్యార్థులు, ఫౌండేషన్ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ఈరోజు సాయంత్రం గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో స్వీట్ల పంపిణీ కార్యక్రమం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి అభినందనలు ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు సాయంత్రం గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో స్వీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేసే క్రమంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది మాటకు కట్టుబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం పని తీరును అన్ని వర్గాల ప్రజలు ఆమోదిస్తున్నారు అని ఇప్పటికైనా ప్రతి పక్షాలు దురుద్దేశం తో కూడిన విమర్శలు మానుకోవాలి వారు ప్రతి పక్షాలకు హితువు పలికారు రాష్ట్రంలో ప్రజా పరిపాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది అని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే ముఖ్యం గా నిరంతరం పనిచేస్తుంది అని వారన్నారు



ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మహంకాళి స్వామి కాల్వ లింగస్వామి కార్పొరేటర్ ఎండ్ ముస్తఫా కొలిపాక సుజాత మల్లయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న నాయకులు మారెల్లి రాజిరెడ్డి సుతారీ లక్ష్మన్ బాబు నాయిని ఓదెలు కొప్పుల శంకర్ కౌటం సతీష్ దాసరి ఉమా సాంబ మూర్తి చుక్కల శ్రీనివాస్ అక్రం బొమ్మక రాజేష్ కల్యాణి సింహాచలం మీసాల సతీష్ అడేపు రవి గుండెటీ రాజేష్ గుండేటి శంకర్ కంకణాలు రాజు నజిమొద్దీన్ అనుమ సత్యనారాయణ కుడిదల శివ బుర్ల శ్రీనివాస్ గుమ్మడి రవి చింతల రాజిరెడ్డి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అతి వేగంగా వచ్చిన లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల తీవ్ర ఒకరి మృతి చెందారు,

# లారీ ఢీ ఒకరి మృతి.

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మనోహరాబాద్ మండలం తుపాకులపల్లి గ్రామానికి చెందిన ముత్యాలు గజ్వేల్ మండలం చిగురుపల్లి గ్రామంలో ఉంటున్న తన కూతురు సబిత ను చూడడానికి వెళుతుండగా జాతీయ రహదారి హిమాంపూర్ చౌరస్తా వద్ద తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ టీఎస్ 09 ఎఫ్టి 1552 గల ద్విచక్ర వాహనాన్ని, మరొక్క కారును వెనకనుంచి వేగంగా ఢీ కొట్టిన లారీ నెంబర్ టీఎస్ 08 యుబి 6206 వాహనం లారీ డ్రైవరు అతి వేగంగా అజాగ్రత్త వల్ల నడపడం వల్ల తన తండ్రి మృతి చెందాడని ముత్యాలు కొడుకు ఎశం రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపారు, ఇట్టి డైవర్ పై రేపు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

# శనివారం రోజు బస్టాండ్ నుంచి మునిసిపాలిటీ సైడ్ బండిని సైలెన్సర్ తీసివేసి పెద్ద శబ్దముతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే విధంగా శబ్ద కాలుష్యమువెళ్తున్న బండి పట్టివేత.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు గోదావరిఖని బస్టాండ్ నుంచి మునిసిపాలిటీ గోదావరిఖని సైడ్ వెళ్తున్న వెన్నంపల్లి స్వర్ణేష్ ఇందారం గ్రామస్తుడు తన యొక్క యమహా హార్వాన్ 5, పెద్ద బండిని సైలెన్సర్ తీసివేసి పెద్ద శబ్దముతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే విధంగా శబ్ద కాలుష్యము చేస్తూ పాదచారుల ప్రయాణానికి భంగం కలిగించడం జరిగినది అంతే కాకుండా ఇట్టి బైక్ని ట్రిబుల్ రైడ్ గా నడపడం జరిగినది మిత్రులందరికీ సాయి సిద్ధార్థులని ఎక్కించుకొని సరదాగా చెక్కర్లు కొట్టడం జరుగుతున్నది ఇది గమనించిన రామగుండం ట్రాఫిక్ పోలీసులమైన మేము కాపు కాసి పట్టుకొని తల్లిదండ్రులు బంధువులు అయినా ఇందారం గ్రామస్తులని పిలిచి వారికి సత్ప్రవర్తన కలిగించే విధంగా గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగినది.ఇట్లు ట్రాఫిక్ సిఐ రాజేంద్రప్రసాద్ గోదావరిఖని.



# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన బీజేవైఎం నాయకులు కాంపెల్లి రఘుబాబు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శనివారం రోజు స్థానిక కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా కరీంనగర్ కి వచ్చిన సందర్భంగా ఆయనని గోదావరిఖని మాజీ బీజేవైఎం నాయకులు రామగుండం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాంపెల్లి రఘుబాబు మరియు గడ్డం శివ కుమార్ సతీష్ హృదయపూర్వక కలిసి శాలువా బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు సుమారు 30 మంది యువకులతో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు చంద్రశేఖర్ నగర్ లో పర్యటించిన మనాలి రాజ్ ఠాకూర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకి 45వ డివిజన్ చంద్రశేఖర్ నగర్ లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసు కొని వారి సమస్యలు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చోప్పరి శ్రీనివాస్, మీసాల సతీష్, మహిళ కాంగ్రెస్ నాయకులు శోభ, లావణ్య, జ్యోతి, మరియు భారీగా డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్ : కొజ్జాగూడ గ్రామస్తులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని ఎలువర్తి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొజ్జాగూడ గ్రామ బొందల గడ్డ ఆక్రమిస్తున్నారని శంకర్పల్లి మండల రెవెన్యూ అధికారి సురేందర్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా తాత, ముత్తాతల, కాలం నుండి ఇక్కడే బొందలు పెట్టే వాళ్ళమని ఇప్పుడు కొంతమంది దాని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు మాకు న్యాయం చేయండి సార్ అని కొజ్జా కూడా గ్రామస్తులు శంకర్పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.



# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో విపరీతంగా అసాంఘిక కార్యకలాపాలు

## -మేకల మధుసూదన్ రెడ్డి, కన్వీనర్, ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్



**ఉప్పల్, జూన్ 22( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ భగయత్ లేఔట్ లో గల్లీ గల్లీలలో విపరీతంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం, అర్ధరాత్రి వేళలో వీధిలైట్ల ఆన్, ఆఫ్ బాక్సులను పగలగొట్టి రాత్రి మద్యం సేవించడం తెల్లారిందాక గంజాయి కొట్టడం అలవాటుగా మారిందని ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. ఉదయం వాకింగ్ చేసే వాకర్స్ కు లే అవుట్ లో అన్ని రోడ్లపై తాగి పడేసిన బీరు సీసాల గాజు ముక్కలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 420 ఎకరాల భగయత్ లేఅవుట్ కు పోలీసు అవుట్ పోస్టింగ్ పెట్టాలని అప్పటి హెూంమంత్రి మహమ్మద్ అలీ ని కలిసి వెల్ఫేర్ అసోసియేషన్ వారు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని, కానీ లే అవుట్ లో ఇలాంటి ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉప్పల్ పోలీసులు ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టి అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపి వారిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. లేఅవుట్ లో రాత్రి వేళలో పెట్రోలింగ్ పెంచాలని ఆయన కోరారు.

# జూన్ 23న జరిగే మహాసభలను జయప్రదం చేయండి



ఖమ్మం వాస్తవ తెలంగాణ: జూన్ 23న జరిగే ఐఎఫ్టియు వైరా ఐదవ మహాసభను జయప్రదం చేయండి ఇఫ్ట్ వైరా ఏరియా కార్యదర్శి యలదండి బాబు పిలుపు 2024 జూన్ 23న ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా విక్రమ్ భవన్ (అమరుడు కిరణ్ నగర్ )లో నిర్వహిస్తున్నామని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు వైరా ఏరియా కార్యదర్శి ఎలదండి బాబు పిలుపునిచ్చారు. శనివారం వైరాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎలదండి బాబు పాల్గొని ప్రసంగించారు. మహాసభకు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు అధ్యక్షత వహిస్తారని, ప్రారంభో పన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య చేస్తారని, వక్తలుగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ వెంకన్న, జిల్లా కార్యదర్శి జి రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎస్ కెలాల్ మియా, సిఎల్సి జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొనే సమస్యల మీద చేయటం జరుగుతుందని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఎలదండి బాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంబొగ్గు గనులను ప్రైవేటుపరం చేయడాన్ని ఆదానే అంబానీలకు మేలు చేసే కుట్ర ఇందులో దాగి ఉన్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రముఖ రచయిత్రి బుకర్ ప్రైజ్ గ్రహిత అరుంధతి రాయిపై ఢిల్లీ గవర్నర్ ఉపా కేసు బనాయించి మానసికంగా ఎ దే వి, ం చ డ ం ప్ర జా స్వా వ్య ా ని కి విరుద్ధమైనదని, కుక్కే కుట్రలో భాగంగానే అరుంధతి రాయి పైన కేసు నమోదు చేస్తున్నారని, గతంలో చాలామంది కుట్ర కేసులు ఎదుర్కొంటూ జైల్లో మగ్గుతున్నారని, భవిష్యత్తులో కూడా మేధావుల మీద తప్పుడు కేసులు బనాయించే ప్రమాదం ఉన్నదని ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు ప్రజలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. మహబూబ్నగర్ జిల్లాలో చెంచు బాలికపై అత్యాచారం చేసి,హత్య చేయటం దుర్మార్గమైన చర్యని, నిందితులను కఠినంగా శిక్షించాలని, బాలిక తల్లిదండ్రులకు ప్రభుత్వం ఆర్థికంగా సహకారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాదావత్ బాల్య మృతికి నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి వాస్తవ తెలంగాణ : మండలంలోని వాల్యాతండా గ్రామానికి చెందిన బాదావత్ బాల్య మృతికి తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



వరంగల్ రైతు డిక్లరేషన్ లి శ్రీ రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫా లో రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం పై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకుంటుందని,ఆర్థికంగా ఎంత కష్టమున్న ఇబ్బంది ఉన్న రుణమాఫీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి,మంత్రి వర్గనికి కృతజ్ఞతలు తెలిపారు..

# ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని ఆర్టీఓకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ విద్యార్థి పరిషత్(టిజివిపి)



ఆర్మూర్ జూన్ 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆర్మూర్ ఇన్చార్జి అఖిల్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆర్టీఓ వివేకానంద కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ యొక్క బస్సులో ఫిట్నెస్ మరియు బస్ కండిషన్ ఉండాలని అలాగే డ్రైవర్ కి డ్రైవింగ్ లైసెన్స్ మరియు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండాలని ఈ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోనీ పాఠశాలల బసులను సీజ్ చేయాలి వారిపై చర్యలు తీసుకోవాలి విద్యార్థుల భద్రతకై పాల్పడాలని ఆర్టీఓకి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ వర్ధన్ నసాయి అర్జున్

# హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...!

- వచ్చే నెల నుంచి రూ. 31 వేల కోట్లతో రుణమాఫీ అమలు
- నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి,వాస్తవ తెలంగాణ న్యూస్ : పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా



మోటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మంఢ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ. 31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు

# జర్నలిస్టు అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన టియుడబ్ల్యూఐ.జే.యు జిల్లా కమిటీ, నవనాథపురం ఆర్మూర్ క్లబ్ సభ్యులు





ఆర్మూర్ జూన్ 22, వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గోసికొండ అశోక్ కుమార్ గుండెపోటుతో కొన్ని రోజుల కింద మ-రణించడం జరిగింది. శనివారం రోజు నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మరియు ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సీనియర్ పాత్రికేయుడిగా సమర్ధవంతమైన పాత్రను పోషిస్తూ యువ పాత్రికేయులకు ఆదర్శంగా నిలిచి తను చేసిన సంస్థ పేరును ఇంటిపేరుగా మార్చుకున్న ఈనాడు అశోక్ మరణం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ ,జిల్లా కార్యదర్శి అరవింద్ బాలాజీ, కోశాధికారి ప్రసాద్, సంజీవరెడ్డి నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్, ఉపాధ్యక్షుడు ముద్రకోల వినోద్, ప్రధాన కార్యదర్శి మహేష్ ,సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు ,మాజీ అధ్యక్షుడు గంగా మోహన్ తదితరులు

# ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు కు సన్మానించిన దేవాదాయశాఖ నూతన ఈవో శివ రుద్రప్ప



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జూన్ 22 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ స్వగృహంలో శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ కు దేవాలయ శాఖ కొత్త ఈవో శివ రుద్రప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ నూతనంగా దేవాదాయ శాఖ ఈవో నియమితులైన శివ రుద్రప్ప వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రమ మందిరం చైర్మన్ హన్మడ్లు శేట్, కౌన్సిలర్ వివేకానంద మహేందర్, పండు, అధికారులు బియస్ వీర్ శెట్టి, తదితరులు ఉన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత**

హైదరాబాద్22 జూన్ వాస్తవ తెలంగాణ న్యూస్: హైదారాబాద్ నగరంలో పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. శిశు మందిరంలో పదవ తరగతి చదివి 10/10 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సైదాబాద్ సరస్వతినగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా శిశు మందిర ప్రధానాచార్యులకు శ్రీ సరస్వతి విద్యాపీఠం-భాగ్య నగర్ విభాగ్ వైపు నుండి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. శిశు మందిరంలో చదివిన విద్యార్థులు ఈనాడు అనేక రంగాల్లో ప్రతిభ చూపారని తెలిపారు. పదవ తరగతి తదుపరి అత్యంత కీలకమైన దశ అని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా , శిశు మందిరంలో నేర్చుకున్న సంస్కారాలను నిత్య జీవితములో అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సేవా ప్రముఖ్ కుందూరు విద్వాన్ రెడ్డి, భాగ్య నగర్ విభాగ్ అధ్యక్షులు సింహాద్రి సూర్యనారాయణ, విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్ర శర్మ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ అమరేందర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుణ్ణాల దశరథ రెడ్డి, హైదారాబాద్ జిల్లా కార్యదర్శి జమాల్ పూర్ గంగాధర్, శ్రీ సరస్వతి శిశు మందిరం- సరస్వతినగర్ అధ్యక్షులు పురుషోత్తమరావు, జిల్లా, విభాగ్ కార్యకారిణి, విద్యార్థులు

# తహశీల్దార్ భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో తహశీల్దార్ అధికారులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 22 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం తహసీల్దార్ తాసిల్దార్ భాస్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సిబ్బంది స్థానిక తహసీల్దార్ సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భాస్కర్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు ఆర్డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ డిప్యూటీ తహసీల్దార్ రాజు పటేల్ సర్వేర్ కృష్ణ ఆర్డీవో సిబ్బంది జాన్ తాసిల్దార్ సిబ్బంది సుధాకర్ రాజు ధరణి ఆపరేటర్లు రాజు రవి అటెండర్లు తదితరులు

# ఆర్మూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాల సరస్వతికి ఘనంగా సన్మానం



ఆర్మూర్ జూన్ 22, వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఆర్మూర్ పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న పట్వారి గోపికృష్ణ పట్వారి తులసి వారి యొక్క మాతృమూర్తి బాల సరస్వతి రామ్ నగర్ పద్మశాలి సంఘం ఐదవ తర్ప గౌరవప్రదంగా సన్మానించారు ఈ సందర్భంగా సమాజ సేవను అందించే కుమారులను జన్మనిచ్చిన మాతృమూర్తిని గౌరవించుకోవాలనే ఉద్దేశంతో వారిని సన్మానించామని అధ్యక్షులు సైబర్ సుధాకర్ తెలిపారు.. ఈ సందర్భంగా రోటరీ సేవలు చేస్తున్న పట్వారి గోపికృష్ణను కార్యదర్శిని కూడా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండ గంగాధర్ కోశాధికారి కేతన్ లక్ష్మణ్ ఆడే ప్రభాకర్ నరేందర్ గుద్దేటి రమేష్ సుధాకర్ గణేష్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028